క్లుప్తంగా

అబ్దుల్ కలాంకి ఘన నివాళి



అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

సింగరాయకొండ: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సుల్తాన్, షేక్ పటేల్, సయ్యద్ ఆబిద్‌అలీ, షేక్ అల్లాభక్షు, తాండ్రరామ్మూర్తి ఏఆర్ రఫీ, షేక్ అబ్దుల్లా పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవర్చుకోవాలి



గ్రంథాలయంలో పాల్గొన్న విద్యార్థులు

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో చదవడం మాకిష్టం గ్రంథాలయ నిర్వాహకుడు జి.వర్ధన్‌రాజు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్‌రాజు పిల్లలు పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

జేవీవీ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక



డాక్టర్ షేక్ గౌస్



జి.వెంకటరావు

సీఎస్‌పురం(పామూరు): జనవిజ్ఞాన వేదిక సీఎస్‌పురం మండల అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ షేక్.గౌస్, జవంగుళ వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పామూరు ఆదిత్య జూనియర్ కళాశాలలో ఆదివారం సీఎస్‌పురం, పామూరు మండలాల జేవీవీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీవీ సీఎస్‌పురం మండల అధ్యక్షునిగా నవోదయ మానవహక్కుల సొసైటీ చైర్మన్ డాక్టర్ షేక్.గౌస్, ప్రధాన కార్యదర్శిగా జవంగుళ వెంకటరావు, గౌరవాధ్యక్షునిగా డీజీపేట జెడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం పీఎం రసూల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను మూఢనమ్మకాల నుంచి దూరం చేయాలన్నారు. గిద్దలూరులో ఆగస్టు 9, 10 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదంచేయాలని కోరారు. కార్యక్రమంలో జేవీవీ జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ తిరివీది చెన్నకృష్ణ, వి.మాలకొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, శంకర్, అబ్దుల్‌బాషా, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న చైర్మన్, కమిషనర్

కనిగిరిరూరల్: ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, కమిషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. ప్లాస్టిక్ నివారణపై ఆదివారం పట్టణంలోని వ్యాపార సముదాయాల వద్ద, దుకాణాల వద్ద ప్రచార అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్, కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి గూర్చి వివరించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జౌళి, నారా గుడ్డ సంచులను వాడాలని తెలిపారు. సంస్థల ప్రతినిధులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి కుళాయి పరిసరాలు శుభ్రం చేయండి



అంగన్‌వాడీ కేంద్రం వద్ద బోరు, కుళాయిలు వద్ద అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని సుందర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న మంచినీటి కుళాయి, చేతి పంపు వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. మురికి మయంగా ఉండటంతో నీరు పట్టుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతి పంపు, కుళాయిల ద్వారా వచ్చే నీరు పారే వీలు లేక అక్కడే నిల్వ ఉండటంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక వర్షాకాలంలో అయితే ఆ ప్రాంతం బురదమయంగా మారి నీరు పట్టుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుందన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి వీటి ద్వారా వచ్చే నీరు కాలువలోకి వెళ్లేలా చర్యలు తీసుకుని నీరు పరిసరాల్లో నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కంపకర్ర చెట్లతో నిండిన పామూరు కొత్త చెరువు



కంపకర్ర, పిచ్చిచెట్లతో నిండిన పామూరు పాత చెరువు

చెరువు..మరమ్మతులు కరువు


- అడవులను తలపిస్తున్న చెరువులు
- కంపచెట్లు, పిచ్చిమొక్కలతో తగ్గిపోతున్న చెరువుల నీటి నిల్వ సామర్థ్యం
- చెరువుల అభివృద్ధిని పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- చెట్లతో, పూడికతో నిండిపోయిన కాల్వలు
- ఆందోళనలో అన్నదాతలు

పామూరు:

రైతుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ఏడాది పాలనలో ఒక్కటంటే ఒక్క కార్యక్రమం కూడా రైతుల కోసం కూటమి ప్రభుత్వం చేసింది లేదు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో అడపా దడపా వర్షాలు కురుస్తున్నాయి. అయితే ఏడాదిగా రిజర్వాయర్లు, చెరువు, కాల్వల్లో ఉన్న పూడిక, కంపచెట్లు, పిచ్చిమొక్కలు తొలగించలేదు. దీంతో చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం, నీటి పారుదల అనువుగా కాల్వలు లేకపోవడం రైతులకు శాపంగా మారింది. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం ద్వారా క్రమేపి సాగుకు సరిపడా నీరులేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చెరువులు, కాల్వలు ఆధునీకీకరించాలని రైతులు మొర పెట్టుకున్నా పట్టించుకునే వారే కరువయ్యారు.

మరమ్మతులు మరిచారు..

మండలంలో ఒక మీడియం ఇరిగేషన్ రిజర్వాయర్ మోపాడుతో పాటు 10 మైనర్ ఇరిగేషన్ చెరువు తొట్టి ప్రాంతం కంపకర్ర చెట్లు, పిచ్చిచెట్లు పెరిగి అడవులను తలపిస్తున్నాయి. ఈ చెరువుల ఆయకట్టు పరిధిలో అధికారికంగా 15,799.24 ఎకరాల మేర పంటలు పండే అవకాశం ఉన్నా ఒక్కోసారి వర్షాభావ పరిస్థితులతో ఏడాది పాటు వర్షాలు లేక చెరువులు కంపచెట్లు మొలిచి చిట్టడవిలా తయారవుతున్నాయి. వాటిని తొలగించి చెరువులను ఆధునికీకరించేందుకు అటు అధికారులు, ఇటు పాలకులు పట్టించుకున్న దాఖలాలులేవు. వర్షాలు వచ్చి వరదలు వచ్చిన సమయంలో వస్తున్న పూడికమట్టి, అప్పటికే ఉన్న చెట్లతో చెరువుల్లో నీటినిల్వ సామర్థ్యం తగ్గి సాగుకు పంటలకు సరిపడా నీటి నిల్వలు లేకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడి సాగుకు సెలవు ప్రకటించే పరిస్థితి నెలకొంది. దీనికి తోడు పంటకాల్వలు సైతం కంపచెట్లతో నిండిపోవడంతో నీరు పొలాలకు వెళ్లే పరిస్థితి లేక దయనీయంగా మారింది. వర్షాలు కురిసి చెరువులకు నీరుచేరే లోగా తూములు బాగు చేయించడంతో పాటు, కాల్వల్లో పూడిక, కంపచెట్లు తొలగించి నీటి పారుదలకు అనుగుణంగా కాల్వలను సిద్ధం చేయాలని రైతులు కోరుతున్నారు.



కంపకర్ర చెట్లతో నిండిన మోపాడు రిజర్వాయర్



కంపకర్ర, పిచ్చిచెట్లతో నిండిన పామూరు పాత చెరువు ఒకటవ పంట కాల్వ

ప్రశ్నార్థకంగా మరుతున్న ఆయకట్టు

మండలంలో ఉన్న ఏకైక మీడియం ఇరిగేషన్ రిజర్వాయర్ మోపాడుతో పాటు మిగిలిన 10 చెరువులు సైతం పూర్తిగా వర్షాధారంపై ఆధారపడ్డవే. మోపాడు మీడియం ఇరిగేషన్ రిజర్వాయర్ ఆయకట్టు ప్రకాశం జిల్లాలో పామూరు మండలం, నెల్లూరుజిల్లాలో కొండాపురం మండలంలో కలిపి మొత్తం 12,719 ఎకరాలు. మైనర్ ఇరిగేషన్ చెరువులైన పామూరు పాతచెరువుకింద 380.18, దూబగుంట్ల చెరువు కింద 137.06, వగ్గంపల్లి చెరువుకింద 360, పడమటి కట్టకిందపల్లి చెరువుకింద 650, చట్టుమడుగు చెరువు కింద 70, నుచ్చుపొద చెరువుకింద 68, బోడవాడ చెరువుకింద 385, రేణిమడుగు చెరువుకింద 370, సిద్ధవరం చెరువు కింద 200, మాలకొండాపురం చెరువుకింద 460 ఎకరాలు మొత్తం మోపాడు రిజర్వాయర్‌తో కలిపి 15,799.24 ఎకరాల ఆయకట్టు భూములున్నాయి. గతంలో మోపాడు, పామూరు పాతచెరువు కట్టలు దెబ్బతినగా చెరువు కట్టలపై చెట్లను తొలగించి కట్టలు బలోపేతం అయ్యేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

చెరువు, రిజర్వాయర్‌లలో చెట్లు తొలగించాలి:



మోపాడు రిజర్వాయర్‌తో పాటు మిగిలిన చెరువు తొట్టి ప్రాంతాల్లో కంపకర్ర చెట్లను తొలిగించి చెవురుల్లో నీటినిల్వ సామర్థ్యం పెంపుపై అధికారులు, పాలకులు దృష్టిసారించాలి. అదేవిధంగా కట్టపై చెట్లను తొలగించి బలోపేతం చేయాలి. పంటకాల్వల్లో చెట్లను, పూడికను తొలగించి సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలి.

అంజినేయులు, రైతుసంఘ నాయకులు, పామూరు

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు



కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై

టంగుటూరు: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగమల్లీశ్వరరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి రోడ్ల వెంబడి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మందుబాబు బహిరంగంగా పొలాల్లో మద్యం తాగి సీసాలు పగలకొడుతున్నారని, దీని వల్ల రైతులకు ఇబ్బంది ఎదురవుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిని 10 మందిని డ్రోన్ సాయంతో గుర్తించివారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం టోల్‌ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేసి 10 మంది వాహనదారులకు రూ.1850 జరిమానా విధించారు.

వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజ, గోత్ర నామార్చనలు మొదలగు ప్రత్యేక పూజలు, సహస్రనామార్చన నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇచ్చారు. మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమా శంకర్, పాల్గొన్నారు.

మోసానికి బాబు బ్రాండ్ అంబాసిడర్



ముప్పవరంలో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న నేతలు

కొండపి: మోసానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బచ్చల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని ముప్పవరంలో గ్రామ నాయకుడు మాదాల సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు ముందంజలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. పేద విద్యార్థులు చదువుకు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకాన్ని రూపొందిస్తే దాన్ని తల్లికి వందనంగా పేరు మార్చి పథకం ఆలోచన లోకేది అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అమలు చేయకుండా ప్రజలు, నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అందరం సమష్టిగా ముందుకు సాగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, మండల సీనియర్ నాయకులు గొట్టిపాటి మురళి, బొక్కిసం సుబ్బారావు, మండవ మాలకొండయ్య, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంత రావు, బొల్లా సుబ్బారావు, గ్రామ నాయకులు బొడ్డపాటి కోటేశ్వరరావు, బొడ్డపాటి శ్రీహరి బాబు, మలసాని రాంబాబు, బొడ్డపాటి నరసింహ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుండా మోసం



కామేపల్లిలో బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నేతలు

జరుగుమల్లి(సింగరాయకొండ): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ఏవిధంగా మోసం చేస్తున్నారో తెలియజేసి ప్రజలను చైతన్యవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు అన్నారు. జరుగుమల్లి మండలం కామేపల్లి, పీరాపురం, వర్ధినేనివారిపాలెంలో ఆదివారం బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ పార్టీ గ్రామ విస్తృత స్థాయి సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పిన్నిక మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాలు అమలు చేయలేదని తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు కూడా సక్రమంగా కావడం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు సంతకంతో బాండ్లు ఇచ్చి మరీ మోసం చేశారని విమర్శించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆడబిడ్డ నిధి అమలు చేస్తే రాష్ట్రాన్ని అమ్మేయాల్సి ఉంటుందని చెప్పడం కూటమి ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ పోస్టర్లను ఆవిష్కరించారు. పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మనోహర్‌రావు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు మారంరెడ్డి గంగాధర్‌రెడ్డి, వి.రమణయ్య, గాలి కృష్ణమూర్తి, గాలి మాల్యాద్రి, పచ్చవ బ్రహ్మయ్య, సర్పంచ్ బొట్లగుంట మాల్యాద్రి, కోయి కృష్ణ, జి.మస్తాన్ సాహెబ్, సీహెచ్ ఆదినారాయణ, సీహెచ్ వెంకటేశ్వర్లు, సీహెచ్ సుబ్బారావు, పత్తిపాటి సింగయ్య, సీహెచ్ తిరుపతయ్య, పత్తిపాటి వెంకటేశ్వర్లు, పిన్నిక కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాల అమల్లో ప్రభుత్వాలు విఫలం



మాట్లాడుతున్న సయ్యద్ షర్మిల

కనిగిరిరూరల్: మహిళా చట్టాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో ఆదివారం ఐద్వా పట్టణ నాల్గవ మహాసభలు బి.ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు తీవ్ర వివక్షతకు, అణిచివేత, హింసకు గురవుతున్నారన్నారు. చట్టాలు ఉన్నా అవి కార్యరూపం దాల్చాలంటే ఉద్యమ పంథాయే శరణ్యమన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిలా మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం, శక్తివంతం చేయడమే ఐద్వా లక్ష్యంగా తెలిపారు. ఐద్వా నాయకులు లక్ష్మీ ప్రసన్న, చిన్నక్క, ఆదిలక్ష్మి, ఎలీశమ్మ, ప్రమీల, చిన్నక్క, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, వెంకటమ్మ, తిరుపతమ్మ, పీసీ కేశవరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాలను కమిటీలను ప్రకటించారు.


బీసీ సెల్ కనిగిరి మండల అధ్యక్షునిగా గవినబోయిన సుబ్బారావు, ఉపాధ్యక్షునిగా చల్లగాలి గురుస్వామి, గాలి వెంకట సబ్బయ్య, జనరల్ సెక్రటరీలుగా గొట్లం శ్రీరాములు, పాముల వెంకట సుబ్బయ్య, గాలి వెంకటేశ్వర్లు, సెక్రటరీలుగా మేకపోతుల రసూల్, సురభి చెన్నయ్య, ముప్పూరి మాలకొండలరావు, దన్నవరం యోగయ్య, బొల్లిగల మల్లికార్జున, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తాళ్లపల్లి చిన్న నారాయణ, రామగిరి నాయబ్ రసూల్, బండి సురేష్, బత్తుల వెంకట రమణయ్య, దండేబోయిన కొండారావు, కోనంకి చిరంజీవి, మాలపాటి మాల్యాద్రిలను నియమించారు.

క్రిస్టియన్ మైనార్టీ సెల్ విభాగం మండల కమిటీ అధ్యక్షునిగా దంతులూరి వెంకటయ్య, ఉపాధ్యక్షునిగా కుమ్మరికుంట షద్రక్, కుమ్మరికుంట స్యామ్ సన్, జనరల్ సెక్రటరీలుగా కుమ్మరి కుంట చిన రోశయ్య, కుమ్మరి కుంట కొండయ్య, మేకా ఇస్రాయేల్, సెక్రటరీలుగా ముంగరి ఆదాం, వంగేపురం నెహమీయా, కుమ్మరికుంట్ల ఆదాము, కుమ్మరికుంట్ల సంగీత రావు, కుమ్మరి కుంట ఏసయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నల్లె పోగు ఎలీషా, ఎండ్లూరి కొండయ్య, వంగేపురం సాల్మన్, వంగేపురం ఆనోక్, వంగేపురం యాకోబు, సానం నర్సయ్య, సానం షద్రక్‌లను


దివ్యాంగుల విభాగం కనిగిరి మండల కమిటీ అధ్యక్షునిగా మార్తాల రమణారెడ్డి, ఉపాధ్యక్షునిగా పాలూరి వెంకటేశ్వర్లు, ఎడమకంటి వెకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీలుగా పోలక సుబ్బారెడ్డి, ఎడమకంటి శేఖర్, కుమ్మరికుంట్ల దయానందం, సెక్రటరీలుగా అట్లా వసంత కుమార్‌రెడ్డి, ఎస్ శ్రీనివాసులరెడ్డి, మునగల సుబ్బారెడ్డి, ఎల్ వంశీకృష్ణారెడ్డి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బెజవాడ బీబీజాన్, పి.కోటేశ్వరరెడ్డి, డి.సుందరరావు, ఏ లక్ష్మయ్య, కె.కొండయ్య, కుమ్మల ఏసులు, ఎం మార్కులను నియమించారు.

మహిళా విభాగం మండల కమిటీ అధ్యక్షురాలిగా పాపనబోయిన కోటమ్మ, ఉపాధ్యక్షురాలిగా నరాలరమణమ్మ, రెక్కల విజయలక్ష్మీ, జనరల్ సెక్రటరీలుగా కుమ్మరికుంట్ల సౌందరయ్య, రావులపల్లి తిరుపతమ్మ, ముద్దా వనితమ్మ, సెక్రటరీలుగా సంగటి రోజా, గూడూరు కరుణమ్మ, విశ్రాంతమ్మ, వీరంరెడ్డి పద్మ, చేగిరెడ్డి ప్రశాంతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నిమ్మక సుమతి, అంబటి అర్మజ్యోతి, అల్లాటిపల్లి తిరుపతమ్మ, నూకతోటి చంద్రకళ, బత్తుల కళ, ఇముకుందా కుమారి, చిమ్మి కృష్ణ వేణిల ను నియమించారు. పంచాయతీరాజ్ విభాగం మండల అధ్యక్షునిగా ఇండ్లా మాలకొండరాయుడు, ఉపాధ్యక్షునిగా చిలకల మాలకొండారెడ్డి, బాలు రామిరెడ్డి, జనరల్ సెక్రటరీలుగా మేడం వెంకట సుబ్బయ్య, వినుకొండ ఓంకారం, ఇండ్లా ఓంకారం, సెక్రటరీలుగా నేలటూరి దేవయ్య, గొరిగే వెంకట సుబ్బయ్య, రాచగుండ్ల పెద్ద నాగయ్య, దేవరాజు గట్టు మల్లికార్జున, తుమ్మల నాగయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పాపనబోయిన గురవయ్య, జి.విజయ్‌కుమార్, చెన్నబోయిన తిరుపతయ్య, ఏనుగంటి తిరుపతయ్య, లక్కిరెడ్డి వీరాంజనేయులు, కాకునూరి చిన రాయుడు, భీమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిల ను నియమించారు. ప్రచార విభాగం మండల అధ్యక్షునిగా కుమ్మరికుంట్ల రవి, ఉపాధ్యక్షునిగా కాసుల రాజు, బాదం రమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా వడ్డేరవి, జి.వెంకటేశ్వర్లు, పోలక రామ సుబ్బారెడ్డి, సెక్రటరీలుగా తమ్మినేని అనంతయ్య, పోలక వెంకటరెడ్డి, మాలపాటి రాధాకృష్ణా, ఆలూరి రామస్వామి, గుంటూరి రమణయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రామసుబ్బారెడ్డి, నెలకుర్తి వెంకట నారాయణ, గొల్లపురాజు ప్రసాద్, మూలే కృష్ణారెడ్డి, గుడిపాటి వెంకటరెడ్డి, ముద్దా ప్రకాశం, ఎర్రంగుంట్ల నాగేశ్వరరావులను నియమించారు. వలంటీర్ విభాగం మండల అధ్యక్షునిగా మడతల వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షునిగా పగడాల శివ కృష్ణా, గుదే శ్రీను, జనరల్ సెక్రటరీలుగా తాళ్లపల్లి మాల్యాద్రి, నూకతోటి శ్రీనివాసులు, పాలూరి రవీంద్రారెడ్డి, సెక్రటరీలుగా మాలపాటి తిరుపతి రెడ్డి, అన్నబోయిన భాగ్యలక్ష్మి, పల్లపాటి ఉదయ్ కిరణ్, శ్రీరాం రవీంద్ర, తమ్మినేని తిరుపతిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మల్లెల శ్యామ్యుల్, ఎలికపాటి స్టాలిన్, బరిగే గురుకృష్ణా, పాపనబోయిన బాల గురవమ్మ, రామచంద్రపు వెంకటయ్య, గవినిబోయిన పిచ్చయ్య, మేడా వెంకట నాగిరెడ్డిలను నియమించారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, అభిషేకం



మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణ చేస్తున్న అర్చకులు, భక్తులు




అభిషేక పూజలో పాల్గొన్న భక్తులు



గోపూజలో పాల్గొన్న భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం స్వామికి అభిషేకం, గోపూజ అర్చకుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు మంతాల శివప్రసాద్‌శర్మ పంచామృతాలతో స్వామి ఉత్సవమూర్తికి అభిషేకం చేశారు. గోశాలలో గోపూజ నిర్వహించారు. అనంతరం మహానైవేద్యంతో ఆలయ ప్రదక్షిణ చేసి స్వామికి సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మనేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రమాద స్థలిలో రామిరెడ్డి మృతదేహం

పరవాడ: జేఎస్ ఫార్మాసిటీ దరి తానాం జంక్షన్ ఫైర్ స్టేషన్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం మహమ్మద్ పురం గ్రామానికి చెందిన కొండపు రెడ్డి రామిరెడ్డి(39) మృతి చెందాడు. మృతుడు కూర్మన్నపాలెంలో నివాసం ఉంటూ ఫార్మాసిటీలోని ఓ ప్రైవేట్ కంపెనీలో నాలుగేళ్ల నుంచి పొక్లెయిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. పెళ్లయింది. పిల్లలు లేరు. ఆదివారం సాయంత్రం విధులు ముగించుకుని బైక్‌పై వేగంగా కూర్మన్నపాలెం వెళ్తున్న క్రమంలో బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను దాటుకుని విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ప్రమాదంలో రామిరెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతివేగమే ప్రమాదానికి కారణంగా భావిస్తున్నామని సీఐ మల్లికార్జునరావు చెప్పారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లిలోని ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

వాహనాల తనిఖీ

హనుమంతునిపాడు: వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్సై కె.మాధవరావు అన్నారు. స్థానిక కంభం కనిగిరి రహదారిలో వేములపాడు వద్ద ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల ధ్రువీపత్రాలు పరిశీలించి సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.